


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 152 | కర్నూలు | బుధవారం, ఆగస్టు 12, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## శ్రీ ప్రహ్లాద రాయలకు తెప్పోత్సవం



మంత్రాలయం,ఆగస్టు 11,(శ్రీచక్ర):ప్రసిద్ధధార్మికక్షేత్రమైన మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామి పూర్వ అవతారమైన శ్రీ ప్రహ్లాద రాయలకు తెప్పోత్సవ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ సప్త రాత్రోత్సవాలలో భాగంగా సోమవారం మధ్యారాధన వేడుకలు పురస్కరించుకుని పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పరిమళ తీర్థ పుష్కరిణి ( కోనేరు) లో తెప్పొత్సవంలో భాగంగా శ్రీ ప్రహ్లాదరాయులను కోనేటి లోని మంటపంలో ఆశీనులను చేసి ప్రత్యేక పూలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం తెప్పోత్సవంలో ఉత్సవ రాయలను ఆశీనులను చేసి పుష్కరిణిలో వైభవంగా ఉరేగించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు , గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్యులు, ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు, ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ఇంజనీర్ సురేష్ కోనాపూర్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, కుర్డీ జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కమనీయం శ్రీ రాఘవేంద్రస్వామి మధ్యారాధన వైభవం..

### స్వర్ణ రథంపై ఊరేగిన శ్రీ రాఘవేంద్రుడు
### మూల బృందావనాన్నికి విశేష క్షీరాభి శేకం










మంత్రాలయం, ఆగస్టు 11,(శ్రీచక్ర) : పవిత్ర ధార్మిక క్షేత్రమైన మంత్రాలయం తుంగా తీరాన వెలసిన శ్రీ రాఘవేంద్ర గురుసార్వభౌముల మధ్యారాధన మహోత్సవం వేడుకలు కమనీయంగా జరిగాయి. శ్రీ రాఘవేంద్ర స్వామి సజీవ బృందావన ప్రవేశం చేసి నేటికి 354 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శ్రీ మఠంలో సప్త రాత్రోత్సవాలు పురస్కరించుకుని సోమవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో మధ్యారాధన వేడుకలు సందర్భంగా, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష క్షీరాభి శేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి నవరత్న స్వర్ణ కవచాలు, ప్రత్యేక పూలతో అలంకరించి హారతి ఇచ్చారు. అనంతరం స్వర్ణ రథంపై శ్రీ రాఘవేంద్ర స్వామి స్వర్ణ ప్రతిమను,స్వామి రచించిన శ్రీమన్న్యాయ సుధ పరిమళ గ్రంధాలను ఉంచి ప్రత్యేక పూజలు చేసి అశేష భక్త జనం మధ్య మఠం ప్రాకారంలో అశేష భక్తుల భజన కీర్తనలు, భాజా భజంత్రీల మధ్య ఓం శ్రీ రాఘవేంద్రాయ నమః.. అంటూ అంగరంగ వైభవంగా ఊరేగించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు విశేష అభిషేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. ఉత్సవ మహోత్స వాలను తిలకించేందుకు, ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి అశేష భక్తులు తరలివచ్చారు. నేడు మహారథోత్సవం.. పవిత్ర తుంగా తీరం లో కొలువైన శ్రీరాఘవేంద్ర స్వామి 354 వ సప్త ఆరాధన మహోత్సవాలు సందర్భంగా మంగళ వారం ఉత్తరారాధన మహోత్సవ వేడుకలు పురస్కరించుకుని మంత్రాలయం పుర వీధుల్లో మహారథోత్సవంను వైభవంగా ఊరేగింపు నిర్వహించనున్నారు. శ్రీ రాఘవేంద్రుడి మహారథోత్సవం తిలకించేందుకు దేశ నలుమూలల నుంచి అశేష భక్తజనులు కదిలి రానున్నారు.





## రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో భవ్య శ్రీ ప్రతిభ



కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 11 (శ్రీచక్ర) :పెద్దపాడులోని ఏపీ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న భవ్య శ్రీ ఇటీవల విశాఖపట్నం వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో పాల్గొని షాట్ పుట్ విభాగం నందు గోల్డ్ మెడల్, డిస్కస్ త్రో విభాగం నందు గోల్డ్ మెడల్ సాధించింది. త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపునపాల్గొంటారని విద్యార్థిని తల్లితండ్రులు భూపాల్, రత్న కీర్తి తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని జిల్లా క్రీడాకారులు ఆకాంక్షించారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు


మంత్రాలయం, ఆగస్టు 11,(శ్రీచక్ర) : ధార్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 354 వ సప్త ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో మధ్యారాధన వేడుకలు పురస్కరించుకుని సాయంత్రం యోగీంద్ర కళామంటపలో బెంగళూరు కు చెందిన ఆర్కే శంకర్ గ్రూపు వారిచే నిర్వహించిన వీణావాద్యం, బెంగళూరుకు చెందిన విద్వాన్ రాయచూరు శేషగిరిదాస్ వారిచే దాసవాణి, అదే బెంగళూరు కు చెందిన ప్రభాత కళాకారులచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులను పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## అకాల వర్షం రైతులకు భారీ నష్టం



కోట ఆగస్థు 11 (శ్రీ చక్ర): : ఆదివారం రాత్రి నుండి మండలంలోని పలు గ్రామాల్లో అకస్మాత్తుగా కురిసిన వర్షం రైతుల కష్టాలను పెంచింది. గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికి ఒక్కసారిగా వర్షం రాత్రికి రాత్రి భారీగా వర్షం రావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా కోట మండలం తిన్నెలపూడి పంచాయతీ పరిధిలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు నీటిలో మునిగిపోవడంతో నష్టాలు తప్పవని రైతులు వాపోతున్నారు.వరి పంట తడవడంతో నాణ్యత తగ్గిపోవడంతో పాటు ధాన్యం సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.ఈ నష్టాల వల్ల రైతులు పెట్టుబడులు తిరిగి రాకపోవడమే కాకుండా అప్పుల బారం మరింత పెరిగే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.గ్రామాల్లోని రైతులు రాబోయే రెండు రోజులు వర్షాలు కొనసాగితే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉంటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## శ్రీశైలం మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ



నారాయణవనం,ఆగస్టు 11(శ్రీచక్ర):శ్రీశైలం మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి ఓపెన్ హార్ట్ సర్జరీ అనంతరం నగరి సమీపంలో కనంమిట్ట వద్ద ఉన్న తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.సమాచారం తెలు సుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం సాయంత్రం నగరి సమీపంలో ఉన్న కనంమిట్టకు చేరుకొని రెడ్డువారి చక్రపాణిరెడ్డిని పరామర్శించారు.తాజా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చక్రపాణి రెడ్డి త్వరగాకోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ,ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ ప్రజా క్షేత్రంలోకిరావాలని ఎమ్మెల్యే ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు నాగభూషణం రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

### మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్









కర్నూలు, ఆగస్టు 11 (శ్రీచక్ర): దేశ సంస్కృతి సంప్రదాయాలను సంరక్షిస్తూ ప్రతి రంగంలో ఆర్ఎస్ఎస్ చేస్తున్నటువంటి సేవలు ప్రశంసనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక కర్నూలు నగర శివారులోని మునగాలపాడు వద్ద 10 ఎకరాల విస్తీర్ణంలో కేశవ స్మృతి మండలి నూతన భవన నిర్మాణానికి అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ విరజానంద స్వామి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంస్థ సభ్యులు ఎంతో క్రమశిక్షణతో కూడిన వారన్నారు. తను కూడా ఎనిమిదో ఏట నుంచి ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లేవాడినని తద్వారా క్రమశిక్షణ, మంచి నడవడిక అలబడ్డాయి అన్నారు. పిల్లలకు చిన్నప్పటినుంచే పెద్దలను గౌరవించే సంస్కృతి, దేశం పట్ల భక్తి అలవాడేలా సంస్థ ఎంతగానో కృషి చేస్తుందని టీజీ వెంకటేష్ అన్నారు. చిన్నప్పటినుంచే పిల్లలలో క్రమశిక్షణ మంచి నడవడిక అలవాడితే తద్వారా సమాజం దేశం అభివృద్ధి చెంది బలంగా తయారవుతుందని అన్నారు. ప్రపంచంలో ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజ సేవకు అంకితమయ్యే సంస్థ ఏదైనా ఉందంటే అది ఆర్ఎస్ఎస్ మాత్రమేనని టీజీ వెంకటేష్ కొనియాడారు. సంఘ శాఖలో క్రమశిక్షణను అలవర్చుకుని తమ కుటుంబాలను కూడా వదులుకొని సమాజం కోసమే జీవితాలను అంకితం చేసిన వారిని ఎంతోమందిని కూడా ఇక్కడ చూడవచ్చు అని ఆయన అన్నారు. అటువంటి సంస్థ చేపట్టినటువంటి కార్యక్రమాల్లో తాము కూడా భాగం కావడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు టీజీ వెంకటేష్ తెలిపారు. సంస్థ చేపడుతున్నటువంటి కేశవ స్మృతి మండలి నిర్మాణానికి తన తల్లి గారు అయినా దివంగత శ్రీమతి గౌరమ్మ గారి పేరు మీద ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ముందు ముందు కూడా ఆర్ఎస్ఎస్ సంస్థ చేపట్టే ఎటువంటి కార్యక్రమాల కైనా తనవంతుగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని టీజీ వెంకటేష్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థలదాతలు శ్రీ భగవాన్ బాలసాయి సెంట్రల్ ట్రస్టీ రామారావు, ఆదర్శ అనంతయ్య, ఆర్ఎస్ఎస్ అఖిలభారత సేవా ప్రముఖ సెంథిల్, క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్, మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

# చంద్రగిరిలో కోటి రూపాయలతో "అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్" ప్రారంభం.

### "రాయలసీమ జోన్‌లోని రైతులకు "అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్" సేవలు అందిస్తుంది.



చంద్రగిరి,ఆగస్టు11(శ్రీచక్ర):రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని,చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకమైన 'అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్' ను రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.1 కోటి 4 లక్షల 64 వేల నిధులతో మంజూరు చేసింది.ఈ కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని కి మండల స్థాయి అధికారులు, వ్యవసాయ సిబ్బంది, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కోడింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాయలసీమ జోన్ మొత్తానికి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు కోడింగ్ విధానాన్ని తొలిసారిగా చంద్రగిరిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతుల పట్ల ఉన్న దూరదృష్టి కారణంగానే రాయలసీమ జోన్‌కు ఈ కేంద్రాన్ని చంద్రగిరిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నాని తెలిపారు.గత ఐదేళ్లలో రైతాంగాన్ని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్ (ఆర్సీసీ) అనేది వ్యవసాయ రంగానికి సంబంధించిన సమాచారాన్ని, డేటాను సేకరించి, విశ్లేషించి, నిల్వ చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రాంతీయ కేంద్రం. ఈ కేంద్రం ద్వారా పంటల వివరాలు, దిగుబడి అంచనాలు,వాతావరణ సమాచారం, నేల ఆరోగ్య స్థితి వంటి కీలకమైన డేటాను సేకరిస్తారు. అలాగే ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు, విత్తనాలు, ఎరువుల పంపిణీ వంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. పంట నష్టాల అంచనా వేయడంలో,రైతులకు సాంకేతిక సహాయం అందించడంలో కూడా ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటుతో రాయలసీమలోని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సేవలు మరియు మార్కెట్ సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం లభిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటుతో చంద్రగిరి నియోజకవర్గం వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా మారనుంది.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు,కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి

## అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది











హైదరాబాద్ ఆగస్టు 11 : మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం. చరిత్రలో నిలిచిపోయే సివిల్స్ అధికారులుగా నిలవాలి. ప్రజా భవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్, ఆగస్టు 11, 2025 సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ప్రజాభవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము. ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్ కి ఎంపికయ్యారని వివరించారు.ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదు అన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు.

# సరకు రవాణా నిర్వహణకు లాజిస్టిక్స్ కార్పొరేషన్: సీఎం చంద్రబాబు



అమరావతి: ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ (%ూశీస్త్రఱర్‌ఱషం జశీతీజూశీ-తీ్‌ఱశీఅ%) ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు (%జష్ట్రబఅతీఱఞఎబ%) ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు తదితర అంశాలపై చంద్రబాబు చర్చించారు.

రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలన్నారు. దీంతో కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. తద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో.. ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద నేషనల్ హైవేలు, రైల్వేలకు నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రతిపాదనలు పంపితే నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని..చినగంజాం తదితర ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు ఎన్ని చోట్ల ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉన్నాయో చూడాలని సీఎం సూచించారు. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది కలగకూడదన్నారు. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని.. అలాంటి పరిస్థితులు రాకూడదని సీఎం అన్నారు.

# వాతావరణ శాఖ హెచ్చరికలపై హోం మంత్రి అనిత సమీక్ష



అమరావతి: వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో హోం మంత్రి అనిత జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా నష్టం జరగనున్న ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాద హాట్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తాజా పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని అధికారులను మంత్రి కోరారు.

# చిత్తూరుప్రతి కార్యకర్త ప్రజానాయకుడు కావాలి...

## బిజెపి శ్రేణులు కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపు





చిత్తూరు... ప్రతి బిజెపి కార్యకర్త ప్రజానాయకుడు గా ఎదగాలి అందుకు అనుగుణంగా ప్రణాళిక లు రచించు కోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపు ఇచ్చారు.చిత్తూరు జిల్లా సారథ్యం యాత్ర లో బాగంగా బిజెపి కార్యకర్తలు సమావేశం లో బిజెపి శ్రేణులు కు దిశానిర్దేశం చేశారు.బిజెపి కార్యకర్తలు కు భయం జంకు అవసరం లేదు ప్రజాక్షేత్రంలో బిజెపి బలపడాలని అందుకు అనుగుణంగా గ్రామ సర్పంచ్, ఎంపిటిసి,జెడ్పీటీసీ, మున్సిపల్ కార్పోరేషన్, కౌన్సిల్ ఎన్నికల లో పోటీ చేసేందుకు సమాయత్తం కావాలని మాధవ్ కార్యకర్తల లో జోష్ నింపే విధంగా ప్రసంగం కొనసాగించారు.బిజెపి కార్యాలయాలు ప్రజలు సమస్యలు పరిష్కారం చేసే వేదిక లు గా మార్చాలని సూచించారు.అదేవిధంగా ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లో నిర్వహించే స్పందన కార్యక్రమాలు లో ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి మన వంతు కృషి చేయాలి.మండల,గ్రామ స్థాయిలో సమస్యలు తెలుసుకుని వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో స్పందన కార్యక్రమం లో సమస్యలు పరిష్కారం చేసే విధంగా స్థానిక నాయకత్వం కృషి చేయాలి.రాష్ట్రంలో అధికారంలో ఉన్న భాగస్వామ్యం ఉన్న పార్టీ గా ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాను.అధికారంలో ఉన్న భాగస్వామ్య పార్టీ గా నామినేటెడ్ పోస్టులు తో పాటు సాగునీటి సంఘాల లో ప్రాతినిధ్యం వచ్చి న విషయాన్ని ఈ సందర్భంగా మాధవ్ గుర్తు చేశారు.ప్రసంగం తొలుత సర్ కట్టమంచి రామలింగారెడ్డి ని స్మరించుకుంటూ ఆయన కృషి పి వివరించారు.కట్టమంచిరామలింగారెడి&థ ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ఆనాడు అయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు.చిత్తూరు జిల్లా లో పాడి పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తాయన్నారు.అదేవిధంగా మామిడి రైతులు కు భరోసా ఇచ్చేందుకు పార్టీ పరంగా కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చారు.

# వైఎస్ఆర్సీపీలోకి రీ ఎంట్రీ ఇస్తున్న విజయసాయి రెడ్డి, ఆమంచి కృష్ణమోహన్



కడప: రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు. శాశ్వత శత్రువులు ఉండరు కదా!. ఇప్పుడు ఇదే ఫార్ములా వైసీపీ విష యంలోనూ జరుగుతోంది. పార్టీని కాదని వెళ్లిపోయిన.. కొందరు నాయకులు పట్టుమని ఏడాదిన్నర కూడా కాకుండానే..తిరిగి వైసీపీలోకి వస్తున్నారని సీనియర్ల మధ్య చర్చ సాగుతోంది. అయితే.. ఇలా వచ్చేవారే మా చోటా మోటా నాయకులు కాదని చెబుతున్నారు. ప్రధానంగా ఎప్పటినుంచో వినిపిస్తున్న పేరు వి. విజ యసాయి రెడ్డి. గతంలో పార్టీని అన్ని విధాలా ముందుకు నడిపించారు. విశాఖ వంటి బలమైన టీడీపీ కంచుకోటలో పాగా వేసేలా చేశారు.విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కర్త-కర్మ-క్రియ కూడా సాయిరెడ్డే. ఈ క్రమంలోనే గత ఎన్ని కల్లో ఆయన ఎంపీ సీటు దక్కించుకున్నారు. అయితే.. అంతర్గత రాజకీయాల కారణంగా.. సాయిరెడ్డి పార్టీ కి దూరమయ్యారు. దీనికి కొందరు నాయకులు కారణమని ఆయన చెప్పుకొచ్చారు. కానీ, జగన్‌పై మాత్రం ఎప్పుడూ ఆయన విమర్శలు చేయకపోవడం గమనార్హం. అంటే.. జగన్‌పై ఆయనకు మంచి అభిప్రాయ మే ఉంది. దీంతో ఇప్పుడున్న పరిస్థితిలో విశాఖలో పార్టీ పుంజుకోవాలంటే.. సాయిరెడ్డి వ్యూహాలు అవస రమని జగన్ భావిస్తున్నారు.దీంతో జగనే స్వయంగా సాయిరెడ్డికి ఆహ్వానం పంపుతున్నారన్న వాదన వినిపిస్తోంది. అయితే.. సాయిరె డ్డి ఆలోచన ఎలా ఉందో చూడాలి. ఒకవేళ ఆయన వైసీపీలోకి వచ్చినా.. తనకంటూ కొత్త టీమ్‌ను ఏర్పాటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పుడున్న నాయకులకు .. సాయిరెడ్డికి మధ్య విభేదాలు ఉన్న నేప థ్యంలో ఒకవేళ ఆయన వైసీపీలోకి వస్తే.. ఎలాంటి వ్యూహం అనుసరిస్తారన్నది చూడాలి. ఇక, మరో నాయ కుడు.. తాజాగా కూడా ఆయన ఎంట్రీపై జగన్ చూచాయగా వ్యాఖ్యానించిన నేత.. ఆమంచి కృష్ణమోహన్. చీరాల మాజీ ఎమ్మెల్యే.ప్రస్తుతం కృష్ణమోహన్.. కాంగ్రెస్‌లో ఉన్నారు. కానీ.. అనుకున్న రేంజ్‌లో ఆయనకు గుర్తింపు లేదు. పైగా.. పార్టీ పుంజుకునే అవకాశం కూడా కనిపించడం లేదు. అలాగని.. వేరే పార్టీలోకి వెళ్లేందుకు అవకాశం లేదు. ఈ నేపథ్యానికి తోడు.. చీరాల వైసీపీలో ఎవరూ యాక్టివ్‌గా లేకపోవడం కూడా.. ఆమంచికి కలిసి వస్తోంది. ఇక, వైసీపీ పరంగా చూసుకుంటే.. కాపు సామాజిక వర్గాన్ని తిరిగి యాక్టివ్ చేసుకునేందుకు ఆమంచి వంటి వారిని చేరదీయడవే బెటర్ అన్నట్టుగా జగన్ భావిస్తున్నారు. ఈ క్రమంలో వీరిద్దరూ కూడా తిరిగి పార్టీలోకి వస్తారన్న చర్చ జోరుగా సాగుతోంది. మరి ఎప్పటికి వారు వస్తారో చూడాలి.

# అవసరమైతే సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళతా.. నిర్మాతలతో భేటీపై మంత్రి దుర్గేశ్



అమరావతి: టాలీవుడ్‌లో నెలకొన్న సమస్యలపై పలువురు అగ్ర నిర్మాతలు . ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కావాలని మంత్రిని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందించారు. నిర్మాతలతో సమావేశం అనంతరం మంత్రి మాట్లాడారు.

“ప్రస్తుతం టాలీవుడ్‌లో నెలకొన్న పరిణామాల గురించి తెలియజేయడానికి నిర్మాతలు వస్తామన్నారు. ఆ మేరకు కలిశారు. ప్రత్యేక ఎజెండా ఏమీ లేదు. ఆందోళన నేపథ్యంలో సినీ కార్మికులు, నిర్మాతలు ఇరువురూ చెప్పే విషయాలు వింటాం. ఈ అంశంపై ఫెడరేషన్, ఫిల్మ్ ఛాంబర్ సామరస్యంగా మాట్లాడుకోవాలి. అవసరమైతే సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి సంబంధిత అంశాన్ని తీసుకెళ్లి చర్చిస్తాం. ప్రభుత్వ జోక్యం అవసరమైతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థాయిలో నిర?యం తీసుకుంటారు. ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తాం. ఏపీలో ఎవరైనా స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు నిర్మించాలని ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తాం” అని పేర్కొన్నారు.

**నిర్మాతల విజ్ఞప్తి..**

మంత్రి దుర్గేశ్‌తో సమావేశం అనంతరం నిర్మాతలు మీడియాతో మాట్లాడారు. “ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సూచనలు ఇచ్చాం. సినీ రంగానికి సంబంధించి ఏపీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరాం. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లను ఆదుకునేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. సినీ రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించాలని కోరాం. థియేటర్ల యజమానులు నష్టపోతున్న దృష్ట్యా ఆదుకోవాలని విన్నవించాం. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని కోరాం. త్వరలోనే ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంను కలుస్తాం” అని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీవీఎస్ఎన్ ప్రసాద్, రవిశంకర్ యలమంచిలి, టీజీ విశ్వప్రసాద్, నాగవంశీ, డీవీవీ దానయ్య, బన్నీ వాసు తదితరులున్నారు.

# పులివెందులలో హై వోల్టేజ్

### ఒంటిమిట్టలో ఓటు కు నాలుగువేలు పులివెందులలో ఓటుకు 7000 రూపాయలు

### ముగిసిన ఎన్నికల ప్రచారం

### నేడు పోలింగ్ - పోలింగ్కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### పోలీసుల హై అలర్ట్

### ఒంటిమిట్టలో 24600 ఓట్లు పులివెందులలో10600 ఓట్లు

బద్వేలు : ఒంటిమిట్ట పులివెందుల జడ్పీటి సి ఎన్నికల సందర్భంగా రెండు మండలాల్లో హై వోల్టేజ్ నెలకొంది ముఖ్యంగా పులివెందుల జడ్ పిటిసి గేలుచుకునేందుకు రెండు పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి మంగళవారం పోలింగ్ జరుగుతుంది ఇప్పటికే అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పులివెందులలో మకాం పెట్టారు ఎవరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన చర్యలు తప్పవని డీఐజీ హెచ్చరించారు ఒంటిమిట్ట మండలానికి అన్నమయ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును నియమించారురెండు మండలాల్లో పెద్ద ఎత్తున ఓటర్లకు సొమ్ము పంపిణీ చేశారు ఒక ఓటుకు 4000 నుంచి 5000 రూపాయలు వరకు పంపిణీ చేసినట్లు సమాచారం పులివెందులలో అయితే ఓటుకు 7000 రూపాయలు ఇచ్చినట్లు తెలిసింది రెండు ప్రధాన పార్టీలైనతెలుగుదేశం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటీలు పడి డబ్బు పంపిణీ చేశారు పులివెందుల నుంచి టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి వైసిపి అభ్యర్థిగా హేమంత్ రెడ్డి బరి లో ఉన్నారు ఈ మండలంలో ఎబీ600 మంది ఓటర్లు ఉన్నారు మొత్తం ఇక్కడ 11 మంది పోటీ పడుతున్నారు ఈ ఎన్నిక ఎంతో ప్రతిష్టాత్మకంగా మారింది ఒక విధంగా చెప్పాలంటే వైసీపీకి ఎన్నిక డు ఆర్ డై గా మారింది ఇపుడు తెలుగుదేశం పార్టీ బాగా పుంజుకుంది లతా రెడ్డి విజయం కోసం టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి ఇంచార్జ్ మంత్రి సవిత మంత్రి రవీంద్ర పార్ధసారథి ఎంపీ సీఎం రమేష్ బైరెడ్డి శబరి ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు ఆర్ మాధవి పుత్త చైతన్య రెడ్డి సుధాకర్ యాదవ్ డిసిసిబి చైర్మన్ సూర్య నారాయణరెడ్డి బండారు శ్రావణి రెడ్డి రితేష్ కుమార్ రెడ్డి ఇతర టిడిపి నేతలు అద్భుతంగా ప్రచారం చేశారు ఇకమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ అవినాస్ రెడ్డిపార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ప్రసాద్ రెడ్డి కడప మేయర్ సురేష్ బాబు అనంతపురం కడప జిల్లాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఎంపీలు నాయకులు వారం పాటు ప్రచారం చేశారు ప్రచారం సందర్భంగా రెండు సంఘటనలు తీవ్ర ఉద్రికతకు దారి తీసేయ్ స్థానిక ఎన్నికల్లో మొట్ట మొదటిసారిగా పులివెందుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు ఒంటిమిట్టలో నువ్వా నేనాఒంటిమిట్ట జెడ్పిటిసి స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముద్దు కృష్ణారెడ్డి వైసీపీ అభ్యర్థిగా సుబ్బారెడ్డి పోటీ పడుతున్నారుతెలుగుదేశం గెలుపు బాధ్యతలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బీసీ జనార్దన్ రెడ్డిజిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు మంత్రి ఫరూక్ గెలుపు కోసం తమ భుజానా చేసుకున్నారు ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పత్తిపాటి పుల్లారావు ఇతర టీడీపీ నేతలు ఒంటిమిట్ట లో మకం వేసి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు ఒంటిమిట్ట పులివెందుల మండలాలకు 700 మంది పోలీసులు చొప్పున నియమించారు ఆలాగే పోలింగ్ రూట్లో ఒక సిఐ స్థాయి అధికారి పోలింగ్ కేంద్రాల వద్ద ఒక ఎస్ఐ ని ఏర్పాటు చేస్తున్నారు పులివెందులలో అన్ని సమాసమస్యత్మక కేంద్రలు కావడంతో ప్రత్యేక పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఐజీ ప్రవీణ్ తెలిపారు కడప ఎస్పీ ఆధ్వర్యంలో ఆరు చెక్పోస్టులు ఏర్పాటుచేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నాట్లు తెలిపారు జిల్లా సరిహద్దులో అద్దాల మరి బాట చెక్ పోస్ట్అమ్మకంపల్లి పార్నపల్లి కణంపల్లి నల్లగొడు వారి పల్లి రాయలవారిపాలెం చంద్ర మామ డాబా అలవలపాడు సర్కిల్ ఎర్ర పల్లి వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు డీఐజీ తెలిపారు

# ఉగ్రవాద నిర్మూలనే "ఆపరేషన్ సింధూర్" - సురభి వాణి దేవి ఎమ్మెల్సీ

## "ఆపరేషన్ సింధూర్ "కవిత్వ సంకలనం ఆవిష్కరణ



హైదరాబాద్, ఆగస్టు 11 : పీ. వీ. సాహిత్య పీఠం. కరీంనగర్. ఉ శరత్ సాహితీ కళా స్రవంతి, కరీం నగర్ సంయుక్త ఆధ్వర్యంలో డా. సబ్బని లక్ష్మీనారాయణ గారి సంపాదకత్వంలో వెలువడిన 'ఆపరేషన్ సిం దూర్' కవిత్వ సంకలనం ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 7న గురువారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజీలు వమాదావ్రూర్, హైదరాబాద్ నందు జరిగింది. ప్రముఖ కవి సంకేపల్లి నాగేంద్రశర్మ సభాధ్యక్షత వహించిన కార్యక్రమానికి శ్రీమతి సురభి వాణి ఎమ్మెల్సీ గారు, ముఖ్య అతిథిగా వచ్చి పుస్తకమును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇప్పటి తరం దేశభక్తి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. దేశభక్తి అంటే ఎవరి పనిని వారు క్రమ శిక్షణయుతంగా చేయడమే అని చెప్పారు. ఆమె రేషన్ సింధూర్ ఘటన లో మన దేశం చూపిన శౌర్యంను స్ఫూర్తిగా నేటి విద్యార్థులు తీసుకోవాలని చెప్పా రు. ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ పద్య కవి డా. ఆచార్య ఫణీం ద్ర, ప్రముఖ న్యాయవాది శ్రీ గులాబీల మల్లారెడ్డి, పీ. వీ. సాహిత్య అధ్యక్షులు కె. వి. సంతోష్ బాబు. సురభి అజిత, శేఖర్ దంపతులు ఛత్రపతి శ్రీనివాస్, సాయి సుమంత్, జనగాని యుగేందర్, గందే పరశు రాంరావు, చెవ్వాకుల రామకృష్ణ, కాలే జ్ విద్యార్థులు, అధ్యాపకులు పాలో న్నారు. కార్యక్రమములో సురభి వాణి "దేవి గారిని సంస్థ నిర్వాహకులు సన్మా న పత్రం సమర్పిస్తూ ఘనంగా సన్మాని పీఠం. అందించారు .. ఆహూతులైన కవుల ను, సంకలనంలో కవితలు వ్రాసిన కవుల , ను నిర్వాహకులు సన్మానించారు.

# బాధితురాలి కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తాం..

**నిందితులకు కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం తరపున చర్యలు..**

**వరకట్న వేధింపులతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ధైర్యం చెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ**



కొండవరం(మొవ్వ): ఆగస్టు 11, వరకట్న వేధింపులకు బలైన పల్లికొండ శ్రీవిద్య ఆత్మకు శాంతి చేకూర్చేలా కుటుంబ సభ్యులకు పూర్తి న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ భరోసా ఇచ్చారు. ఇటీవల వరకట్న వేధింపులకు ఉయ్యూరులో అత్త వారింటి వద్ద ఈ నెల మూడవ తేదీన మరణించిన పల్లికొండ శ్రీవిద్య వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సోమవారం ఉదయం మొవ్వ మండలం, కొండవరం గ్రామంలో వారి గృహం వద్ద పరామర్శించి, జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు చేపట్టి నిందితులకు కఠిన శిక్షపడేలా బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర మహిళా కమిషన్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తమ కుమార్తె చనిపోయేంత పిరికిది కాదని, పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కోరారు. అనంతరం ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్ మీడియాతో మాట్లాడుతూ కొండవరం గ్రామానికి చెందిన పల్లికొండ నాగరాజు, శివ నందీశ్వరమ్మల 23 ఏళ్ల కుమార్తె వివాహం జరిగిన మూడు నెలలకే చనిపోవడం చాలా బాధాకరమన్నారు. భర్తతో పాటు అత్తింటి వారు అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించి మరణానికి గురిచేసిన వారిని క్షమించరాని తీవ్రమైన నేరంగా పేర్కొంటూ ప్రస్తుతం కేసుకు సంబంధించిన విచారణ పూర్తి కాగానే నిందితులకు కఠిన శిక్ష విధిస్తామన్నారు. విద్యార్థి దశలో ఎంతో ప్రతిభ కలిగి కృష్ణా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో బంగారు పతకం సాధించిన శ్రీవిద్య, ప్రైవేట్ కళాశాల నుంచి ఉద్యోగ అవకాశాన్ని పొందడంతో పాటు ఇటీవల రాసిన ఆర్ ఆర్ బి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తన సత్తా నిరూపించుకుందని, ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన ఆమె జీవితం విషాదకరంగా ముగియటం జీర్ణించుకోలేని సంఘటన అన్నారు. ఏ ఆడపిల్లకైనా పెళ్లి అనేది ఎన్నో ఆశలు, కలలతో కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని, అయితే కాళ్ల పారాణి ఆరకముందే అత్తింటి వారి వరకట్న వేధింపులకు గురై విషాదంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై జాప్యం చేయకుండా పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారని, ప్రస్తుతం కేసు విచారణ కొనసాగుతోందని, దీనిని మరింత వేగవంతం చేసి బాధితురాలి కోరిక మేరకు నిందితులకు కఠిన శిక్షపడేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో మరి ఏ మహిళకు ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు, అత్తింటి వారింట్లో ఆడపిల్లలకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలని, అందుకు రక్షణ కల్పించడానికి వన్ స్టాప్ సెంటర్లు, మహిళా పోలీస్ స్టేషన్, మహిళా కమిషన్ వంటివి అండగా ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆడపిల్లలు ఫిర్యాదు చేయడంలో సంకోచించవద్దని, సమస్యలను ఎదుర్కోవడంలో ధైర్యంగా ఉండాలని, సొంత కాళ్ళ మీద నిలబడేందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, డి.ఎస్.పి ధీరజ్ వినీల్, తహసిల్దార్ మస్తాన్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ తో పాటు ఉన్నారు.

## గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ

# విస్తరణ కోసం కృషి చేస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. ఈ విషయం పై ఆమె లోక్సభలో ఎంపీ ప్రశ్నించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి గారు సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్లో 170 మంది యువతకు ఆన్లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ాఔఆఅ), గవర్నమెంట్ ఈ-మార్కెట్ప్లేస్ (ఉవఓ)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అలాగే 2023 సెప్టెంబర్ 4న మెటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణను బలోపేతం చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఈ-కామర్స్ శిక్షణ మరింత విస్తరింప చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. దీంతో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామీణ, గిరిజన యువతకు స్థిరమైన ఆదాయాన్ని అందించడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# 6 గ్యారంటీలతో దిగజారిన ఆర్థిక వ్యవస్థ

హైదరాబాద్, ఆగస్టు 11: తెలంగాణ అభివృద్ధిలో తీవ్రమైన క్షీణత కనిపిస్తోంది. ఇదంతా చూడాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు అని తాజా కాగ్ నివేదిక అందుకు అద్దం పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖఖీ) అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం, చేతికానితనం కారణంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో తెలంగాణ ఆదాయం బాగా తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడైందన్నారు.'కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 6 గ్యారంటీలను ఇచ్చింది. కానీ అదే హామీలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. ఆర్థిక రంగానికి హామీలే తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. తెలంగాణ ప్రభుత్వ ఆదాయం తగ్గుముఖం పడుతోంది, మరోవైపు అప్పులు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇది రాకెట్ శాస్త్రం మాత్రం కాదు. అందరికి అర్థమయ్యే లెక్కలు, వివరాలే. కాంగ్రెస్ నేతల అనుభవ లేమి, పాలనా వైఫల్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పతనం అవుతోంది..కాంగ్రెస్ ప్రభుత్వం ?2,738 కోట్లు మిగులు బడ్జెట్ చూపించారు. కానీ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ముగిసే సమయానికి తెలంగాణకు ?10,583 కోట్ల ఆదాయ లోటు వచ్చింది. ఈ ప్రభుత్వం ఇప్పటికే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకుంది. ఇది వార్షిక లక్ష్యంలో 37.5 శాతం. మరోవైపు రాష్ట్రంలో పన్నేతర ఆదాయాలు తీవ్రమైన తగ్గుదలను సూచిస్తున్నాయి. రూ. 2,26,720 కోట్ల బడ్జెట్లో కేవలం 3.37 శాతం మాత్రమే ఆదాయాన్ని సాధించారు. ఒక కొత్త రోడ్డు వేయకుండా, ఒక కొత్త ప్రాజెక్ట్ ప్రారంభించకుండా, విద్యార్థులకు మంచి భోజనం ఇవ్వకుండానే ఈ ప్రభుత్వం ఏకంగా రూ. 20,266 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఖర్చు చేసిన డబ్బు ఎక్కడికి పోతోంది? ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా కుప్పకూలిపోవడానికి కారణం ఏంటి? తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని, గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ పరిస్థితిని ఎలా వివరించగలరు?. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు దీనికి వారి వద్ద ఉన్న పరిష్కారం ఏంటో స్పష్టంగా చెప్పగలరా?' అని కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నేతలను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై కేటీఆర్ పలుమార్లు విమర్శలు గుప్పించారు. ఢిల్లీకి నోట్ల మూటలు మోసేందుకు పదే పదే ఢిల్లీకి వెళ్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టులు చేపట్టకుండా, రైతులు, మహిళలకు హామీలు అమలు చేయకుండా పైసలు ఎక్కడికి పోతున్నాయి అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 11 జిల్లాలకు ఎల్లో అలెర్ట్

హైదరాబాద్, ఆగస్టు 11: రాగల రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తూర్పు-ఈశాన్య దిశగా అరుణాచల్ ప్రదేశ్ వరకు ఋతుపవన ద్రోణి కొనసాగుతోంది. ఉత్తర అంతర్గత కర్ణాటక దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టం 5.8 కిమీ మధ్య ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 13న వాయువ్య, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రాగల రెండు, మూడు రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పైన పేర్కొన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసే అవకాశం ఉంది. తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

# ఇంజనీరింగ్ క్లాసులు ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 11 రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈఏపీసెట్ కౌన్సెలింగ్ పూర్తయ్యింది. బీటెక్లో కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించి జేఎన్టీయూ రెగ్యులేషన్-2025ను జేఎన్టీయూ ఇటీవల జరిపిన సమావేశంలో అధికారులు ఆమోద ముద్ర వేశారు. అన్ని యూజీ, పీజీ కోర్సులకు సంబంధించి సిలబస్లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్) ముసాయిదాపై ఇందులో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ కాలేజీల నుంచి సూచనలు స్వీకరించి, సిద్ధం చేసిన తుది నివేదికను అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం సమావేశంలో సమర్పించారు. ఈ సమావేశంలో తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలను అధికారులు ఆమోద ముద్ర వేశారు. ఈ విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ ఫస్ట్ ఇయర్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సోమవారం నుంచి క్లాసులు ప్రారంభమయ్యాయి. జేఎన్టీయూహెచ్లో పార్ట్టైం పీహెచ్డీ కోర్సులకు సెప్టెంబరు 12వ తేదీ నుంచి 14 వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 1200 మంది ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు తదితర విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఈ మేరకు సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు (సీశాబ్) సీట్లు కేటాయించింది. జోసా కౌన్సెలింగ్ తర్వాత దాదాపు 13,727 సీట్లు మిగిలిపోయాయి. అందులో ఎన్ఐటీల్లో 4,500, ట్రిపుల్ ఐటీల్లో 3 వేల వరకు సీట్లు ఉన్నాయి. మిగిలినవి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ (స్పా), కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యా సంస్థల్లో ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు సీశాబ్ 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తోంది. అయితే తాజాగా నిర్వహించిన తొలి విడతలో అన్ని సీట్లను కేటాయించినట్లు సమాచారం. ఈ కోటాలో 1,595 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 1,515 మందికి సీట్లు కేటాయించినట్లు సీశాబ్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌రావు ఓ ప్రటకనలో తెలిపారు.

# యూపీని ముంచేసిన వరదలు

# 9 జిల్లాలు అతలాకుతలం

లక్నో, ఆగస్టు 11 : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వరద ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మంత్రులు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తున్నారు. సహాయ సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు, మంత్రులు బాధితుల యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 36 జిల్లాల్లోని 92 తహసీళ్ళు, 1,877 గ్రామాలు ప్రస్తుతం వరదల బారిన పడ్డాయని రిలీఫ్ కమిషనర్ భాను చంద్ర గోస్వామి తెలిపారు. ఈ ప్రాంతాల్లో 6,42,913 మంది వరదల బారిన పడ్డారు, వారికి సహాయం అందించబడిందని చెప్పారు. వరద కారణంగా 84,700 పశువులను సురక్షిత ప్రదేశానికి తరలించారు. ఇప్పటివరకు, వరద కారణంగా 573 మంది ఇళ్ళు దెబ్బతిన్నాయి. వాటిలో 465 మందికి సహాయ మొత్తాన్ని అందించారు. రాష్ట్రంలో 61,852 హెక్టార్లకు పైగా ప్రాంతం వరద ప్రభావానికి గురైంది. 2,610 పడవలు, మోటారు పడవల సహాయంతో ఈ ప్రభావిత ప్రాంతాలకు సహాయ సామగ్రిని పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ ప్రాంతాలలో 67,169 ఆహార ప్యాకెట్లు, 7,99,734 భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాలలో బాధితులకు లంగర్ ద్వారా ఆహారం అందిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించబడుతున్నాయంటే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులతో పాటు పశువుల భద్రత, ఆహారాన్ని యోగి ప్రభుత్వం పూర్తిగా చూసుకుంటోంది. ఇప్పటివరకు, పశువులకు 11,640 క్వింటాళ్ల గడ్డిని పంపిణీ చేశారు. దీనితో పాటు, 5,83,758 క్లోరిన్ మాత్రలు, 2,88,860 ాఖీు ప్యాకెట్లను కూడా పంపిణీ చేశారు. తద్వారా నీటి ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 475 ఆశ్రయాలు వరద బాధితులకు ఆశ్రయం ఇస్తున్నాయి. ఈ ప్రదేశాల్లో 65,437 మంది తాత్కాలికంగా నివసిస్తున్నారు. వరద బాధితులను 1,124 వైద్య బృందాలు వైద్య సహాయం అందిస్తున్నాయి. దీనితో పాటు, 1,517 వరద స్థావరాలను ఏర్పాటు చేశారు, ఇవి ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. ఏ జిల్లా వరదల బారిన పడ్డాయంటే ప్రస్తుతం రాష్ట్రంలోని 36 జిల్లాలు వరదల బారిన పడ్డాయి. వీటిలో అయోధ్య, బహ్రైచ్, బారాబంకి, బస్తీ, కస్గంజ్, హర్దోయి, మొరాదాబాద్, ముజఫర్నగర్, షాజహాన్పూర్, భదోహి, శ్రావస్తి, ఉన్నావ్, ఫరూఖాబాద్, మీరట్, హాపూర్, గోరఖ్పూర్, గోండా, బిజ్నోర్, బదౌన్, కాన్పూర్ నగర్, లఖింపూర్, బిజ్నోర్, బికోరాల్యాండా, బికోరాల్యా, బి. ఘాజీపూర్, మీర్జాపూర్, ప్రయాగ్‌రాజ్, వారణాసి, చందౌలీ, జలౌన్, కాన్పూర్ దేహత్, హమీర్పూర్, ఇటావా, ఫతేపూర్. ఈ జిల్లాలన్నింటిలోనూ సహాయక చర్యలు శరవేగంగా జరుగుతున్నాయి. వారణాసి, గోండా, బహ్రైచ్, ఫతేపూర్లలో పర్యటించిన మంత్రులు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు మంత్రి వరద ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పరిశీలిస్తున్నారు. ఆయన వరద బాధితులను కలుసుకుని, వారికి సహాయ సామాగ్రిని పంపిణీ చేయడంతో పాటు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. అదే సమయంలో ఈ సంక్షోభ సమయంలో ప్రభుత్వం వారితో ఉందని వరద బాధితులకు ఆయన హామీ ఇస్తున్నారు. వారణాసిలో మంత్రి దయాశంకర్ మిశ్రా దయాళు కొత్వాన్ కపిల్ధారలో వరద బాధిత ప్రజలకు సహాయ సామాగ్రిని పంపిణీ చేశారు. వరద నీరు తగ్గుతున్న ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. స్టాంపులు, కోర్టు రిజిస్ట్రేషన్ ఫీజుల రాష్ట్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత) రవీంద్ర జైస్వాల్, సిక్రౌల్ వార్డులోని వరద బాధితులకు సహాయ సామగ్రిని అందిస్తూ, విపత్తు సమయాల్లో ప్రభుత్వం, అధికారులు బాధితులకు అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ సమయంలో ప్రభుత్వం, అధికారుల నుంచి తమకు లభిస్తున్న మద్దతు పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. జలశక్తి మంత్రి గోండా, బహ్రైచ్‌లలో పర్యటించారు అదేవిధంగా, జలశక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ గోండా , బహ్రైచ్ వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. గోండా పర్యటనలో ఎమ్మెల్యే తారాబ్‌గంజ్ ప్రేమ్ నారాయణ్ పాండే కూడా ఉన్నారు. తహసీల్ తారాబ్‌గంజ్‌లోని ఐలిపరసోలి వరద ప్రభావిత ప్రాంతంలోని వరద బాధిత గ్రామస్తులకు మంత్రి వరద సహాయ కిట్లను పంపిణీ చేశారు. దీని తరువాత బహ్రైచ్‌లోని తహసీల్ మహసిలోని గ్రామ పంచాయతీ సచివాలయం పచ్‌దేవ్రీకి చేరుకుని, నీటి ఎద్దడి, కోతతో బాధపడుతున్న ప్రజలతో సంభాషించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయ చర్యలకు నిధుల కొరత అడ్డుకాదని ఆయన అన్నారు

# మునీర్ కు భారత్ వార్నింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 11 : పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికా పర్యటన సందర్భంగా భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ భారత్ గురించి చేసిన ఆరోపణలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఓఇం) తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ అణ్వాయుధ కత్తులు ఊపుతోంది అనేదానికి ఇది ఒక ఉదాహరణ అని అభివర్ణించింది. అణ్వాయుధాలతో బెదిరించడం పాకిస్తాన్‌కు పాత అలవాటు. ఇలాంటి ప్రకటనలు ఎంత బాధ్యతారహితంగా ఉన్నాయో అంతర్జాతీయ సమాజం స్వయంగా చూస్తోంది. ఉగ్రవాద సంస్థలతో సైన్యం కుమ్మక్కైన దేశాన్ని అణ్వాయుధాల నియంత్రణ, బాధ్యతతో విశ్వసించలేమనే అనుమానాన్ని కూడా ఈ ప్రకటనలు బలపరుస్తున్నాయి అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. ఈ ప్రకటనలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికాను కూడా వదల్లేదు. అమెరికాను ప్రస్తావిస్తూ భారతదేశంతో మంచి సంబంధాలు కలిగి ఉన్న దేశం నుండి ఇటువంటి ప్రకటనలు చేయడం విచారకరమని కూడా చెప్పబడింది. అణు బెదిరింపులకు తలొగ్గబోమని భారతదేశం ఇప్పటికే స్పష్టం చేసింది. మన జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూనే ఉంటామని రణధీర్ జైస్వాల్ అన్నరు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికాలోని ఫ్లోరిడా నుండి భారతదేశాన్ని అణు దాడితో బెదిరించారు. ఫ్లోరిడాలో ప్రవాస పాకిస్తానీయులతో మాట్లాడుతూ.. పాకిస్తాన్ అణ్వస్త్ర సంపన్న దేశం అని మునీర్ చెప్పారు. ఎవరైనా పాకిస్తాన్‌ను ముంచెత్తడానికి ప్రయత్నిస్తే, సగం ప్రపంచాన్ని మనతో తీసుకెళ్తాం. అలాగే సింధు నది గురించి కూడా ప్రస్తావించారు. భారతదేశం సింధు నదిపై ఆనకట్ట నిర్మించబోతోందని, ఒక వేళ ఆనకట్ట నిర్మిస్తే.. క్షిపణి దాడితో దానిని నాశనం చేస్తామని హెచ్చరించారు.



# స్పోర్ట్స్ న్యూస్

# లోపాలు సరిదిద్దుకోవాలి!



క్రీడా విభాగం: ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్‌ను టీమిండియా 2లి2తో సమంగా ముగించిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో భారత జట్టు అంచనాలకు మించి రాణించింది. సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, అశ్విన్, షమి తదితరులు లేకుండానే భారత్ బరిలోకి దిగింది. వీరు లేని లోటు జట్టుపై పెద్దగా కనిపించలేదు. శుభ్‌మన్ గిల్ తన తొలి సిరీస్‌లోనే కెప్టెన్‌గా జట్టుపై తనదైన ముద్ర వేశాడు. చిరస్మరణీయ ప్రతిభతో జట్టును ముందుండి నడిపించాడు. బ్యాట్‌తోనే కాకుండా సారథిగా కూడా జట్టుపై బాగానే ప్రభావం చూపాడు.

తొలి మ్యాచ్ నుంచే గిల్ అదుతేంగా రాణించాడు. గిల్ దూకుడుగా ఆడుతూ సీనియర్లు విరాట్, రోహిత్‌లు లేని లోటు జట్టుపై పడకుండా చేయడంలో సఫలమయ్యాడు. గిల్‌తో పాటు వైస్ కెప్టెన్ రిషబ్ పంత్, సీనియర్ ఆటగాడు కెఎల్ రాహుల్, యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్‌లు కూడా కూడా బాగానే ఆడారు. ఇక సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా జట్టు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాడు. చిరస్మరణీయ బ్యాటింగ్‌తో పలు మ్యాచుల్లో జట్టును ఆదుకున్నాడు. ఈ సిరీస్‌లో జడేజా ప్రతిభను ఎంత పొగిడినా తక్కువే. వాషింగ్టన్ సుందర్ కూడా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. పలు మ్యాచుల్లో బంతితో, బ్యాట్‌తో జట్టుకు అండగా నిలిచాడు. సిరాజ్, బుమ్రా, ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్ క ృష? తదితరులు బంతితో ఆకట్టుకున్నారు. ఇలా జట్టు విజయంలో ప్రతి ఒక్కరు తమవంతు పాత్రను సమర్థంగా పోషించారు.

**తీరు మారాల్సిందే..**సిరీస్‌లో టీమిండియా అదుతే ప్రదర్శన చే సినా కొన్ని విషయాల్లో పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరిచింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్‌లు వ్యక్తిగతంగా బాగానే ఆడారు. అయితే కలిసి కట్టుగా సా గడంలో విఫలమయ్యారు. ఇద్దరు ఏ ఒక్క మ్యాచ్‌లోనూ జట్టుకు శుభారంభం అందించలేక పోయారు. దాదాపు ఆరు ఇన్నింగ్స్‌లలో వీరు 20 కంటే ఎక్కువ పరుగులను జోడించలేక పోయారు. రాహుల్ రాణిస్తే యశస్వి, జైస్వాల్ సత్తా చాటితే కెఎల్ విఫలం కావడం పరిపాటిగా తయారైంది. దీని ప్రభావం జట్టుపై బాగానే కనిపించింది. రానున్న సిరీస్‌లలో ఓపెనర్లు తమ ఆటను మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇద్దరు సాధ్యమైనంత ఎక్కువగా భారీ భాగస్వామ్యాలు నెలకొల్పేందుకు ప్రయత్నించాలి. వీరితో పోల్చితే ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలీలు చాలా మెరుగైన ప్రదర్శనను చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**నిలకడ లోపించింది..** మరోవైపు టీమిండియా బ్యాటర్లలో నిలకడ కనిపించలేదు. ఒక ఇన్నింగ్స్‌లో రాణిస్తే మరో దాంట్లో విఫలం కావడం అలవాటు గా తయారైంది. యశస్వి, రాహుల్‌ల విషయంలో ఇదే జరిగింది. ఇక యువ ఆటగాడు సాయి సుదర్శన్ విషయంలో కూడా ఇలాంటి పరిస్థితే కనిపించింది. సాయి ఒక ఇన్నింగ్స్‌లో రాణించి రెండో దాంట్లో తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఇక సీనియర్ ఆటగాడు కరుణ్ నాయర్ కూడా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయాడు. పలు మ్యాచుల్లో ఆడే అవకాశం లభించినా ఫలితం లేకుం డా పోయింది.

చివరి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో మాత్రమే నాయర్ అర్ధ సెంచరీ సాధించాడు. మిగతా మ్యాచుల్లో పూర్తిగా నిరాశ పరిచాడు. కోహ్లి, రోహిత్‌లు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో నాయర్ జట్టుకు చ పోయాడు. నితీశ్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్‌లు కూడా పెద్దగా ప్రభావం చూపలేక పోయారు. ఆల్‌రౌండర్లుగా వీరు జట్టుకు అండగా నిలివడంలో విఫలమయ్యారు.

## సిరాజ్‌కు షాకిచ్చిన సచిన్.. 'బాల్ ఆఫ్ ది సిరీస్' ఘనుడు ఎవరంటే..!



అండరన్స్ - టెండూల్కర్ ట్రోఫీలో నిప్పులు చెరిగిన మహ్మద్ సిరాజ్ మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ షాకిచ్చాడు. మియా భాయ్‌కు తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడిన సచిన్.. భారత జట్టు చరిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన అతడిని కాదని ఆకాశ్ దీప్ ను ఎంచుకున్నాడు

అండరన్స్ - టెండూల్కర్ ట్రోఫీలో నిప్పులు చెరిగిన మహ్మద్ సిరాజ్ మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ షాకిచ్చాడు. మియా భాయ్‌కు తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడిన సచిన్.. భారత జట్టు చరిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన అతడిని కాదని ఆకాశ్ దీప్ ను ఎంచుకున్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో 'బాల్ ఆఫ్ ది సిరీస్' గా ఆకాశ్‌కే ఓటేశాడు మాస్టర్ బ్లాస్టర్. జో రూట్‌ను బౌల్డ్ చేసిన బంతినే మాస్టర్ బ్లాస్టర్ బాల్ ఆఫ్ ది సిరీస్ అని చెప్పాడు. అలా అని సిరాజ్‌ను ప్రతిభను తాను తక్కువ చేయడం లేదని సచిన్ తాజాగా ఒక వీడియోలో వెల్లడించాడు.

బర్మింగ్‌హమ్‌లో జరిగిన రెండో టెస్టులో గిల్ సేన సూపర్ విక్టరీతో సిరీస్ సమం చేసింది. ఆ మ్యాచ్‌లో ఆకాశ్ దీప్ క్రీజులో పాతుకుపోయిన జో రూట్‌ను అదుతేమైన బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆకాశ్ సంధించిన ఆ బంతినే సచిన్ బాల్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపిక చేశాడు. 'నా ద ృష్టిలో జో రూట్‌ను బౌల్డ్ చేసిన ఆకాశ్ దీప్ బంతి అదుతేం. అతడి వికెట్ తీయడం మ్యాచ్ ఫలితాన్నే మార్చేసింది. ఆకాశ్ విసిరిన బంతిని కాస్త ఆలస్యంగా ఆడాడు రూట్. భీకర ఫామ్‌తో పాటు టన్నుల కొద్దీ పరుగులు బాదిన రూట్‌ను ఔట్ చేయడం ద్వారా భారత జట్టు విజయావకాశాలు పెరిగాయి. అందుకే.. ఆ బంతిని బాల్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంచుకున్నా' అని సచిన్ వివరించాడు.

## ఫైనల్లో పది మంది

**ఏషియన్ అండర్-19 బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు దుమ్మురేపుతున్నారు. శుక్రవారం జరిగిన వేర్వేరు ప్రత్యర్థులను చిత్తు చేయడం ద్వారా పది మంది ఫైనల్లోకి దూసుకెళ్లారు. ఇందులో ఏడుగురు మహిళా బాక్సర్లు ఉన్నారు.**

బ్యాంకాక్: ఏషియన్ అండర్-19 బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు దుమ్మురేపుతున్నారు. శుక్రవారం జరిగిన వేర్వేరు ప్రత్యర్థులను చిత్తు చేయడం ద్వారా పది మంది ఫైనల్లోకి దూసుకెళ్లారు. ఇందులో ఏడుగురు మహిళా బాక్సర్లు ఉన్నారు.

నిశ(54కి), ముస్కాన్(57కి), విని(60కి), నిశా(65కి), ఆర్తీకుమారి (75కి), పార్చి తోకాన్(80ంకి), మౌసమ్ సుహాగ్(65కి) తుదిపోరుకు అర్హత సాధించి కనీసం రజతం ఖాయం చేసుకోగా, రాహుల్ కుందు (75కి), హేమంత్ సాంగ్వాన్(90కి), క్రితిక(80కి) ఫైనల్లోకి ప్రవేశించారు.




వేర్వేరు వయసు విభాగాల్లో భారత్ నుంచి మొత్తం 40 మంది బాక్సర్లు పోటీపడుతున్నారు.

## ఒసాకాకు షాక్

**కెనడా యువ సంచలనం విక్టోరియా ఎంబోకో సరికొత్త చరిత్ర సృష్టించింది. 2025 కెనడా ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఆమె గెలుచుకుని ఈ టోర్నీ గెలిచిన అత్యంత పిన్న వయస్కురాలైన కెనడా దేశస్తురాలిగా రికార్డులకెక్కింది.**

## విక్టోరియాదే కెనడా ఓపెన్ టైటిల్



మాంట్రీల్: కెనడా యువ సంచలనం విక్టోరియా ఎంబొకొ సరికొత్త చరిత్ర స ృష్టించింది. 2025 కెనడా ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఆమె గెలుచుకుని ఈ టోర్నీ గెలిచిన అత్యంత పిన్న వయస్కురాలైన కెనడా దేశస్తురాలిగా రికార్డులకెక్కింది. ఫైనల్‌లో విక్టోరియా.. 2-6, 6-4, 6-1తో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించి తన తొలి కెనడా టైటిల్‌ను సాధించింది. ఈ విజయంతో ఆమె డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో టాప్-25లోకి దూసుకొచ్చింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను అమెరికా కుర్రాడు బెన్ షెల్టన్ గెలుచుకున్నాడు.

## ఆర్ఆర్ కెప్టెన్‌గా ధ్రువ్ జురెల్.. జట్టు పోస్ట్‌కి అర్థమిదేనా..?




గత ఐపిఎల్ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు చెత్త ప్రదర్శన చేసింది. 14 మ్యాచుల్లో కేవలం 4 మ్యాచుల్లో గెలిచి టేబుల్‌లో 9వ స్థానంతో సీజన్‌ను ముగించింది. అయితే ఆర్ఆర్ కెప్టెన్‌గా ఉన్న సంజూ శాంసన్ జట్టును వీడే ఆలోచనలో ఉన్నాడని సోషల్‌మీడియా కోడై కూస్తోంది. 2027 వరకూ సంజూకి ఆర్ఆర్‌తో అగ్రిమెంట్ ఉన్నా.. అతడని రిలీజ్ చేయాలని జట్టును సంజూ కోరాడట. అయితే అతని స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలను ఎవరికి అప్పగిస్తారనే విషయంపై చర్చ మొదలైంది. తాజాగా ఆర్ఆర్ పెట్టిన ఓ పోస్ట్ చూస్తే అభిమానులకు కొంత క్లారిటీ వచ్చిందనే చెప్పుకోవచ్చు.మరికొన్ని రోజుల్లో ప్రారంభమయ్యే దులీప్ ట్రోఫీ ఆడేందుకు భారత కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ సిద్ధమయ్యాడు. అతడు సెంట్రల్ జోన్‌కి కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని ఆర్ఆర్ సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తూ.. "స్టంప్స్ వెనక ఉండి మ్యాచ్‌ను మార్చేసే ప్లేయర్ అతడు" అంటూ పేర్కొంది. ఫోటోపై కెప్టెన్ జురెల్ అంటూ క్యాప్షన్ పెట్టింది. దీంతో సంజూ శాంసన్‌ని జట్టు నుంచి తప్పించి.. కెప్టెన్సీ బాధ్యతలను ధ్రువ్‌కి అప్పగిస్తారని.. ఫ్యాన్స్ అనుకుంటున్నారు. మరి కొంతమంది మాత్రం ఈ నిర?యంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.నాలుగేళ్లుగా రాజస్థాన్‌కి కెప్టెన్‌గా ఉంటున్న సంజూ జట్టును వీడి.. చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె) గూటికి చేరనున్నాడని టాక్. సిఎస్‌కె కూడా అతన్ని తీసుకునేందుకు ఆసక్తిగా ఉందట. ఆరో టైటిల్‌ని లక్ష్యంగా పెట్టుకున్న సిఎస్‌కె సరైన కెప్టెన్ కోసం ఎదురుచూస్తోంది. గత సీజన్‌లో తొలుత కొన్ని మ్యాచులు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీ చేసినా.. బాధ్యతలు అప్పగించారు. కానీ, జట్టు 4 మ్యాచులు మాత్రమే గెలిచింది. ఇప్పుడు తమ జట్టులోకి సంజూ లేదా కెఎల్ రాహుల్‌ని తీసుకుంటే అది తమకి బాగా కలిసి వస్తుందని సిఎస్‌కె అనుకుంటోంది. ఈ క్రమంలోనే సంజూ ఆర్ఆర్‌ని వీడేందుకు రెడీగా ఉండటంతో అతన్ని తమ జట్టులోకి ట్రేడింగ్ చేసుకోవాలని భావిస్తోంది. సంజూను సిఎస్‌కెకి ఇస్తే.. ఇద్దరు ఆటగాళ్లకు తమకు ఇవ్వాలని రాజస్థాన్ షరతు పెట్టేందుకు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది.

## కోహ్లీ ప్రాక్టీస్ షురూ..
## అలా చూడలేకపోతున్నాం అంటున్న ఫ్యాన్స్

టీం ఇండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ రికార్డుల రారాజు. క్రికెట్ చరిత్రలో ఎవరికి సాధ్యం కాని ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. అందుకే అతనంటే భారతీయులే కాదు.. విదేశీ క్రికెట్ అభిమానులు కూడా అంత ఇష్టపడుతుంటారు. అయితే విరాట్ గత ఏడాది టి-20 ఫార్మాట్‌కి, ఈ ఏడాది సుదీర్ఘ టెస్ట్ ఫార్మాట్‌కి గుడ్ బై చెప్పేశాడు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశ చెందారు. అయితే వన్డే ఫార్మాట్‌లో కోహ్లీ ఇంకా కొనసాగుతుండటం వారికి కాస్త ఊరటనిచ్చింది. తాజాగా క్రికెట్ మైదానంలోకి అడుగుపెట్టేందుకు కోహ్లీ ప్రాక్టీస్ ప్రారంభించాడు.

అందుకు సంబంధించిన ఫోటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశాడు. గుజరాత్ టైటాన్స్ సహాయక కోచ్ నయీమ్ అమిత్‌తో కలిసి లండన్‌లోని ఓ ఇండోర్ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్నప్పటి ఫోటోని అభిమానులతో పంచుకున్నాడు. 'సోదరా.. నాకు సహాయపడుతున్నందుకు క ృతజ్ఞతలు. ఎప్పుడు నిన్ను చూడటం ఆనందంగా ఉంటుంది' అని ఆ ఫోటోకి కోహ్లీ (%ఎఅతీఖ్ ఖశీస్త్రశ్రీఱ%) క్యాప్షన్ ఇచ్చాడు. అయితే ఈ ఫోటోలో కోహ్లీ చూడటానికి ఫిట్‌గా కనిపించినప్పటికీ.. తెల్లగడ్డంతో ఉన్నాడు. దీంతో అభిమానులు కోహ్లీని అలా చూడలేకపోతున్నాం అంటూ కామెంట్ చేస్తున్నారు. 'నువ్వు పెద్దవాడివై పోతున్నావంటే మనసు ఒప్పుకోవడం లేదు. నువ్వు ఎల్లప్పుడూ యాంగ్రీ యంగ్ మ్యాన్ లుక్‌లోనే ఉండాలి' అని అంటున్నారు.

కాగా, అక్టోబర్ 19 నుంచి టీం ఇండియా.. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ఆడనుంది. ఇందుకోసమే కోహ్లీ ప్రాక్టీస్ ప్రారంభించాడు. అసలు టిం ఇండియా ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల అది వాయిదా పడింది.

# తెల్లవారు జామున వచ్చే కలలు నిజమవుతాయా?



తెల్లవారు జామున వచ్చే కలలు నిజమవుతాయా అనే ప్రశ్న చాలా కాలంగా ప్రజలలో ఆసక్తిని కలిగిస్తోంది. మన పూర్వీకులు, ఆయుర్వేద మరియు జ్యోతిష్య శాస్త్ర నిపుణులు తెల్లవారుజామున కలలు వాటి ప్రత్యేకతను గురించి వివిధ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయితే, ఈ విషయంపై సైన్స్ మరియు సాంప్రదాయ విశ్వాసాల మధ్య భిన్నతలు ఉన్నా, తెల్లవారుజామున కలలు చాలా మంది లో ఆసక్తిని రేకెత్తిస్తాయి. 1. ఆధునిక శాస్త్రంలో కలల అర్థం ఆధునిక శాస్త్రం ప్రకారం, మన శరీరం నిద్రలో నాలుగు దశల్లో ఉంటుంది: దశలు 1, 2, 3 మరియు  దశ. ఖీఇఓ దశలో మన మెదడు అత్యంత క్రియాశీలంగా ఉంటుంది, ఈ సమయంలోనే కలలు వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తెల్లవారుజామున మెలకువ రావడానికి సమీపంలో మనం ఎక్కువగా ఖీఇఓ దశలోనే ఉంటాం. అందుకే తెల్లవారుజామున కలలు బలంగా గుర్తు ఉండవచ్చు. శాస్త్రవేత్తలు ఈ కలలను అర్థం చేసుకోవడం, భావోద్వేగాలను వదిలించడం లేదా మన లోతైన ఆలోచనలకు సంబంధించిన ప్రతిఫలంగా పరిగణిస్తారు. “కార్తీకమాసంలో వీరి సిరిసంపదలకు నేనే గ్యారెంటీ అంటున్న శనిదేవుడు!” 2. జ్యోతిష్యశాస్త్రంలో విశ్వాసాలు జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, తెల్లవారుజామున వచ్చే కలలు నిజమవుతాయని విశ్వాసం ఉంది. ఇది ముఖ్యంగా రాత్రి 3 గంటల నుండి 5 గంటల మధ్య వచ్చే కలలపై ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సమయం బ్రహ్మ ముహూర్తంగా పిలుస్తారు, ఇది ఆధ్యాత్మికంగా పవిత్రంగా పరిగణించబడుతుంది. ఈ సమయంలో మనసు ప్రశాంతంగా, స్వచ్ఛంగా ఉంటుంది. అందుకే ఈ సమయంలో కలలు నిజమయ్యే అవకాశం ఉందని కొందరు నమ్ముతారు. 3. సాంప్రదాయ విశ్వాసాలు ప్రాచీన కాలం నుండి ప్రజలు తెల్లవారుజామున కలలు నిజమవుతాయని విశ్వసించారు. భారతీయ సాంప్రదాయం ప్రకారం, ఈ సమయంలో మనసు ప్రశాంతంగా ఉంటుందని, దీని వలన కలలలో వచ్చే విషయాలు భవిష్యత్‌కు సంబంధించి సూచనలుగా పరిగణిస్తారు. ఉదాహరణకు, సంతోషకర కలలు సంతోషకర ఫలితాలను సూచిస్తాయని, భయానక కలలు కొన్ని హెచ్చరికలుగా భావించవచ్చు. 4. ఆధ్యాత్మిక దృష్టికోణం ఆధ్యాత్మికవాదులు తెల్లవారుజామున కలలు శరీరంలోని ప్రాణశక్తి మరియు మనసు మధ్య ఉన్న సంబంధాన్ని ప్రతిబింబిస్తాయని చెబుతారు. ఈ సమయంలో మన ఆత్మ, లోతైన ఆలోచనలు బయటకు రావడం వల్ల కొన్నిసార్లు భవిష్యత్‌కు సంబంధించిన సమాచారం కలలలో ప్రతిబింబిస్తుందని విశ్వసిస్తారు. “కార్తీక మాసంలో ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొట్టబోతున్న రాశులు వీరే” 5. వ్యక్తిగత విశ్వాసం తర్కశాస్త్రం ప్రకారం, కలలు అక్షరాలుగా నిజమవుతాయా లేదా అన్నది వ్యక్తిగత విశ్వాసం , ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది. మనం కలలను ఎలా అర్థం చేసుకుంటామో, వాటిని ఎలా మన జీవితంలో అన్వయిస్తావెూ అనేది ముఖ్యమైనది. తెల్లవారు జామున కలలు నిజమవుతాయా అనే ప్రశ్నకు సరైన సమాధానం ఒకటే లేకపోయినా, మన వ్యక్తిగత విశ్వాసాలు, ఆధ్యాత్మిక దృక్పథం, మరియు మన ఆలోచనలపై ఆధారపడి ఉంటుంది.

# ఫ్రెంచ్ ఫ్రైస్‌తో మధుమేహం ముప్పు!



వారానికి మూడు సార్లు బంగాళాదుంపలతో చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 20% పెరుగుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది.ఫ్రెంచ్ ఫ్రైస్‌తో మధుమేహం ముప్పు!వారానికి మూడు సార్లు తింటే వ్యాధి బారిన పడే ప్రమాదం 20 శాతం ఎక్కువవారానికి మూడు సార్లు బంగాళాదుంపలతో చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 20% పెరుగుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. అయితే ఉడికించిన లేదా కాల్చిన బంగాళాదుంపలతో అంత ప్రమాదం ఉండదని బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. హార్వర్డ్, కేంబ్రిడ్జి యూనివర్సిటీల పరిశోధకులు ప్రారంభంలో మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ లేని దాదాపు 2 లక్షల మంది నుంచి 40 ఏళ్లపాటు సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ క్రమంలో 40 ఏళ్ల తర్వాత వారిలో 22,300 మంది డయాబెటిస్ బారినపడినట్టు గుర్తించారు.వారానికి మూడుసార్లు ఫ్రెంచ్ ఫ్రైస్ తీసుకున్న వారిలో మధుమేహం ప్రమాదం 20? పెరిగిందని గుర్తించినట్టు వెల్లడించారు. అయితే కాల్చిన లేదా ఉడికించిన బంగాళాదుంపలు తీసుకున్న వారికి ఎలాంటి సమస్యా ఎదురు కాలేదని పేర్కొన్నారు. బంగాళాదుంపల స్థానంలో తృణధాన్యాలను ఆహారంగా ఇచ్చినప్పుడు మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గినట్టు కనుగొన్నారు. కానీ.. బంగాళాదుంపలకు బదులుగా అన్నం తీసుకున్నవారిలో మధుమేహం ప్రమాదం పెరిగినట్టు గుర్తించారు.

# ఇంటిని అలంకరించడానికి చూడచక్కని స్వదేశీ కళాకృతులు.. వీటికి జీఐ ట్యాగ్ కూడా ఉందండోయ్

పండగలు, పంక్షన్లకు ఇంటిని దులిపి, అందంగా అలంకరించడం చాలా మందికి అలవాటు. చాలా మంది ఇంటిని అలంకరించుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకుంటారు. ఇంటిని కొందరు రకరకాల పెయింట్‌లతో నింపేస్తే..మరి కొందరు అందంగా ఫర్నీచర్‌తో అలంకరిస్తారు. ఇంటి అలంకరణకు ఇక్కడ కొన్ని ఐడియాలు సూచిస్తున్నాం.. మీకు నచ్చితే ఫాలో అయిపోండి. ముఖ్యంగా ఇంటి అలంకరణ వస్తువులను కొనుగోలు చేయాలని ఆలోచిస్తే, విదేశీతరహా వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనకండి. స్వదేశంలోనూ ఎన్నో మంచి కళాకృతులు ఉన్నాయి. వాటికి ఉఎ ట్యాగ్ కూడా ఉంది. అవేంటంటే.. పింగ్లా లేదా పురూలియా చిత్రపటం. ఇది ప్రపంచ ప్రసిద్ధి చెందిన కళ. పొడవైన కాగితంపై అందమైన చిత్రాలు ఉంటాయి. వివిధ జానపద కథలు, పౌరాణిక కథలు చిత్రాల రూపంలో ఉంటాయి. వీటికి ఎక్కువగా సహజ రంగులను ఉపయోగిస్తారు. మొదట్లో కాగితంపై వీటిని




వేసేవారు. ఇప్పుడు అలంకరణ కోసం బట్టలు, పాత్రలపై కూడా పెయింట్ చేస్తున్నారు. వీటికి ఇతర దేశాల్లోనూ విపరీతమైన డిమాండ్ ఉంది. వీటిని కళాకారులు హస్తకళల ఉత్సవాలలో ప్రదర్శిస్తారు. అనేక షాపుల్లోనూ పురూలియా వస్తువులు ఉన్నాయి. ఈ వాల్‌పేపర్‌లను ఇంటి అలంకరణలో ఉపయోగించవచ్చు.టెర్రకోట కళాకృతులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి స్థానిక ప్రజలు తమ ఇళ్లను అలంకరించుకోవడానికి, బహుమతులుగా ఇవ్వడానికి బంకురా గుర్రాలను కొనుగోలు చేస్తారు. అలాగే మీ ఇంటిని అలంకరించుకోవడానికి మీరు బంకురాకు వెళ్లాల్సిన అవసరం లేదు. బంకురా నుంచి టెర్రకోట బొమ్మలు ఆన్‌లైన్ లేదా షాపుల్లో కూడా దొరుకుతున్నాయి. ఈ పరిశ్రమకు ఉఎ ట్యాగ్ కూడా వచ్చింది.ఇంటిని వివిధ రకాల డోక్రా విగ్రహాలు, వాల్ ఆర్ట్‌తో అలంకరించుకోవచ్చు. ఈ డోకారా గృహాలంకరణ వస్తువులను వివిధ ఉత్సవాలు, కొత్త మార్కెట్‌లు. సిటీ గిఫ్ట్ షాపులు, బోటిక్‌లలో కూడా ఉంటాయి. డోక్రా నగలు మహిళలకు ఎంతో ఇష్టం. డోక్రా నగలను ఇతరులకు బహుమతిగా కూడా ఇవ్వవచ్చు.కవి జాసిముద్దీన్ ‘నక్షి కంథ క్షేత్రం’ గుర్తుందా? ఈ నక్షి కాంత ఉఎ ట్యాగ్‌ని పొందిన బెంగాల్ మొదటి హస్తకళ. ఈ పరిశ్రమ 2008లో గుర్తింపు పొందింది. ఇటువంటి రచనలు బీర్భూమ్‌లోని అనేక ప్రాంతాల్లో కనిపిస్తాయి. ఈ క్రాఫ్ట్ సాధారణ క్లాఫ్ట్ కంటే చాలా క్లిష్టంగా ఉంటుంది. చక్కటి థ్రెడ్ వర్క్‌లో చేస్తారు. పూలు-ఆకులు-జంతువులు-పక్షులు కాకుండా వివిధ రకాల జానపద కథలు ఈ చేతి కుట్టుల్లో కనిపిస్తాయి. చీరల నుండి గృహాలంకరణ వస్తువుల వరకు ప్రతిదాన్ని కళాకారులు ఈ విధంగా రూపొందిస్తారు.

# ప్రకృతి అందాలకు నెలవు ఈ జలదృశ్యం.. సరస్సులు, జలపాతాల మధ్య తేడా ఏంటి..?




సరస్సులు, జలపాతాలు రెండూ సహజమైనవి. కానీ రెండింటి మధ్య తేడా ఏమిటి అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా?సరస్సులు , జలపాతాలు రెండూ ప్రకృతి ప్రసాదించిన కానుకలు.అయితే ఈ రెండింటి మధ్య ఉన్న పెద్ద తేడా ఏంటో తెలుసా?వాస్తవానికి, సరస్సు అనేది స్థిరమైన నీటి వనరు, ఇది సాధారణంగా భూమిలో లోతైన ప్రాంతంలో ఉంటుంది. దాని చుట్టూ భూమితో చుట్టుముట్టబడి ఉంటుంది. సరస్సుల నీరు సాధారణంగా స్థిరంగా ఉంటుంది. వాటిలో నీటి మార్పిడి పరిమితంగా ఉంటుంది.సరస్సులు సహజంగా లేదా కృత్రిమంగా ఉండవచ్చు. హిమానీనదాలు, టెక్టోనిక్ కార్యకలాపాలు లేదా నదుల కోత కారణంగా సహజ సరస్సులు ఏర్పడతాయి. మానవ కార్యకలాపాల వల్ల కృత్రిమ సరస్సులు ఏర్పడతాయి.జలపాతం అనేది సహజ నీటి ప్రవాహం, ఇక్కడ నది నీరు ఎత్తు నుండి పడిపోతుంది. తరచుగా ఎత్తు నుండి ప్రవహించే నీరు అని పిలుస్తారు. జలపాతాలు సాధారణంగా ఎత్తైన ప్రదేశాలలో కనిపిస్తాయి.నది నీరు ఎత్తు నుండి కొండలు, గుట్టల ఉపరితలంపై పడినప్పుడు జలపాతాలు ఏర్పడతాయి. ఎత్తులో ఉన్న ఈ వ్యత్యాసం నది ప్రవాహాన్ని ప్రభావితం చేస్తుంది. ఫలితంగా జలపాతం ఏర్పడుతుంది.సరస్సులు, జలపాతాలు రెండూ ముఖ్యమైనవి. అయినప్పటికీ అవి ఏర్పడిన విధానం భిన్నంగా ఉంటుంది.మానవ కార్యకలాపాల వల్ల కృత్రిమ సరస్సులు ఏర్పడతాయి. నదుల కోత కారణంగా సహజ సరస్సులు ఏర్పడతాయి.

# మన దేశంలో అత్యంత విలాసవంతమైన ట్రైన్లు ఇవే.. టికెట్ ధరతో ఏకంగా ఓ కారే కొనొచ్చు



చాలా మందికి రైలు ప్రయాణం అంటే మహాఇష్టం. ప్రపంచంలోనే అతి పెద్ద రైల్వే వ్యవస్థ మన దేశంలోనే ఉంది. ప్రతి ఒక్కరూ తమ జీవిత కాలంలో ఒక్కసారైనా రైలులో ప్రయాణించకుండా ఉండరు.అయితే రైలు ప్రయాణం ఎంత ఉత్కంఠ భరితంగా, ఆహ్లాదకరంగా ఉన్నా, రైళ్లలోపల మురికి పరిస్థితుల కారణంగా నిత్యం వేలల్లో ఫిర్యాదులు వస్తుంటాయి. అయితే మనదేశంలో ఫైవ్ స్టార్ హోటల్‌ను మించిన కొన్ని రైళ్లు ఉన్నాయని మీకు తెలుసా? అవును.. వారి టిక్కెట్ ధర తెలిస్తే నోరెళ్లబెడతారు. టికెట్ ధరతో మీరే స్వంతంగా ఓ కారు కొనుగోలు చేయొచ్చు.అదే మహారాజా ఎక్స్‌ప్రెస్. ఎఖీఉఅ ద్వారా మహారాజా ఎక్స్‌ప్రెస్ టికెట్ల బుకింగ్ జరుగుతుంది. ఇది మన దేశంలోనే అత్యంత ఖరీదైన రైళ్లలో ఒకటి. ఈ రైలు అక్టోబర్ నుంచి ఏప్రిల్ వరకు నడుస్తుంది. ఈ రైలు వివిధ రాష్ట్రాల్లోని దాదాపు 12 ప్రదేశాల గుండా వెళుతుంది. ఈ రైలు ఢిల్లీ నుంచి రాజస్థాన్‌లోని జైపూర్, ఉదయపూర్, జోధ్‌పూర్, వారణాసి, ముంబై వంటి ప్రాంతాల మీదుగా వెళుతుంది. 12 కోచ్‌లతో కూడిన ఈ రైలు ప్రయాణీకుల సామర్థ్యం కేవలం 88 మంది మాత్రమే. 4 పగలు, 3 రాత్రులకు ఈ రైలులో ప్రయాణించవచ్చు. ఒక ప్రయాణికుడికి డీలక్స్ క్యాబిన్ ధర సుమారు రూ.2.80 లక్షలు. ఇందులో ప్రెసిడెన్షియల్ సూట్ బుక్ చేసుకుంటే అద్దె 12,900 డాలర్లు అంటే దాదాపు పదిన్నర లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. భారతీయ రాజకుటుంబ సభ్యులను కలవడం, జైపూర్‌లో ఏనుగు పోలో మ్యాచ్‌కు హాజరు కావడం, ఖజురహో ఆలయాన్ని సందర్శించడం వంటి అనేక ఈ వెంట్లకు హాజరయ్యే వారు ఇందులో ప్రయాణిస్తుంటారు.మరో లగ్జరీ ట్రైన్ ప్యాలెస్ ఆన్ వీల్స్.. ప్యాలెస్ ఆన్ వీల్స్ రాజస్థాన్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నడిచే మొదటి లగ్జరీ హెరిటేజ్ రైలు. రాజస్థాన్ రాజస్థాన్ వైభవం ఈ రైలులో ప్రతిబింబిస్తుంది. రైలు లోపలి భాగం రాచరిక సంస్కృతి కనిపిస్తుంది. ఈ రైలును 1982లో ప్రారంభించారు. ఆ సమయంలో ఇది బ్రిటిష్ కాలం నాటి రాజ కోచ్‌లను మోసుకెళ్లేది. ఇందులో అప్పటి రాష్ట్ర పాలకులకు వ్యక్తిగత శిక్షకులు కూడా ఉన్నారు. న్యూఢిల్లీ నుండి ప్రారంభమమై జైపూర్ సవాయి మాధోపూర్, చిత్తోర్‌గఢ్, ఉదయపూర్, జైసల్మేర్, జోధ్‌పూర్, భరత్‌పూర్, ఆగ్రా వంటి నగరాల గుండా ఈ రైలు ప్రయాణిస్తుంది. ఈ రైలులో ప్రయాణించాలంటే సుమారు రూ.3,63,300 టికెట్ కొనుగోలు చేయాలి.దక్కన్ ఒడిస్సీ ట్రైన్ - మహారాష్ట్రలో పర్యాటక ఆకర్షణను పెంచేందుకు దక్కన్ ఒడిస్సీ రైలు ప్యాలెస్ ఆన్ వీల్స్ తరహాలో దీనిని తయారు చేశారు. ఈ రైలు ముంబై నుంచి ప్రారంభమవుతుంది. రత్నగిరి, సింధుదుర్గ్, గోవా, ఔరంగాబాద్, అజంతా-ఎల్లోరా నాసిక్‌తో సహా 10 ప్రసిద్ధ ప్రాంతాల నుంచి వెళుతుంది. ఈ రైలులోని డీలక్స్ క్యాబిన్ ధర రూ.4,76,869 కాగా, ప్రెసిడెన్షియల్ సూట్ ధర రూ.10,32,450. గోల్డెన్ రథం ట్రైన్ - ఈ రైలు దక్షిణ భారతదేశంలోని గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి గుండా వెళుతుంది. 7 రాత్రుల ప్రయాణం. టికెట్ ధర రూ.1,82,000. ఈ రైలు ప్రయాణంలో పచ్చని అడవులు, సుందరమైన జలపాతాల గుండా వెళుతుంది. ప్రయాణ సమయంలో ప్రయాణీకులు రైలు లోపల రాయల్ సేవలను మాత్రమే కాకుండా.. స్పాలు, చికిత్సలు, బార్‌లు, రెస్టారెంట్ సదుపాయం కూడా పొందొచ్చు.






# చీరకట్టు కవిస్తున్న నిత్యశ్రీ



కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫొటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫొటోలు వదిలింది. ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫొటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు



# సోషల్ మీడియా ట్రోల్స్‌కు స్పందించను : చిరంజీవి



సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్‌పై తాను స్పందించనని తెలిపాడు అగ్రనటుడు చిరంజీవి. ఫీనిక్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌కి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు నటుడు చిరంజీవి, తేజ సజ్జా. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన ఒక జర్నలిస్ట్ వలన వచ్చిందని ఈ విషయంలో అతడికి ఎప్పుడూ రుణపడి ఉంటానని చిరంజీవి అన్నారు. ఈ కార్యక్రమంకి వచ్చి బ్లడ్ డోనేట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా బిడ్డ లాంటి తేజసజ్జాకు కూడా బ్లడ్ డోనేట్ చేసినందుకు ధన్యవాదాలు. రక్తదానం పేరు చెప్పగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ పుణ్యం. ఈ సందర్భంగా ఒక విషయం మీతో పంచుకోవాలి అనుకుంటున్నాను. ఎవరో ఒకరు రాజకీయ నాయకుడు కారణం లేకుండా నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు. నేను ఇప్పుడూ రాజకీయల్లో కూడా లేను. అయిన కూడా అప్పుడప్పుడు విమర్శలు వస్తునే ఉంటాయి. అయితే ఈ నాయకుడు ఒకరోజు ఎదో ముంపు ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడ ఒక మహిళ అతడిని నిలదీస్తూ.. చిరంజీవిని అలాంటి మాటాలు అనాలని మీకు ఎందుకు అనిపించిందంటూ కడిగి పారేసింది. దీంతో ఆ వీడియో చూసి ఎమోషనల్ అయ్యాను. ఆ తర్వాత ఆమె వివరాలు తెలుసుకోగా.. చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిసి నాకు గుండె ఉప్పొగింది. అయితే సోషల్ మీడియాలో వచ్చే విమర్శలపై నేను ఎందుకు స్పందించరంటూ అందరూ నన్ను అడుగుతారు. నేను ఎప్పుడూ స్పందించను. నేను చేసే మంచి పనులు నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. విమర్శలపై నేను స్పందించాల్సిన పనిలేదు. నా మంచితనమే మాట్లాడుతుందంటూ చిరంజీవి చెప్పుకోచ్చాడు.

# జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు భారీగా ధరలు




జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 చిత్రం. ఈ సినిమా హిందీలో సాధారణ ధరలతో విడుదల కాబోతుండగా, డబ్బింగ్ వెర్షన్ తెలుగులో మాత్రం టికెట్ ధరలను నిర్మాతలు పెంచబోతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రతి స్టార్ సినిమాకు పెరుగుతున్న టికెట్ ధరలతో పాటు, డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచడం ప్రస్తుతం నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది. ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 సినిమాతో పాటు రజనీకాంత్ నటిస్తున్న కూలీ చిత్రాలు సొంత భాషల్లో సాధారణ టికెట్ ధరల్లోనే ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుండగా.., తెలుగులో ఈ సినిమాలకు టికెట్ ధరలను పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవే కాకుండా ఇంతకుముందు వచ్చిన చాలా తెలుగు సినిమాలకు కూడా టికెట్ ధరలను పెంచి జనాన్ని థియేటర్లకు రాకుండా చేస్తున్నారు నిర్మాతలు. దీంతో సోషల్ మీడియాలో ఈ అంశంపై తీవ్రమైన ట్రోలింగ్ జరుగుతోంది. “ఒకే సినిమా, ఒకే కంటెంట్, కానీ వేర్వేరు భాషలకు వేర్వేరు ధరలు ఎందుకు?” అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. “ఇది తెలుగు ప్రేక్షకులను దోచుకోవడమే” అని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో తెలుగు సినీ పరిశ్రమ స్పందించాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రేక్షకులు సినిమా చూడటం మానేసి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడటం పెరుగుతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు చాలా నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గతంలో ఒక సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.150 నుండి రూ.200 వరకు ఉండేది. కానీ ఇప్పుడు కొత్తగా విడుదలయ్యే ప్రతి స్టార్ సినిమాకు టికెట్ ధరలు రూ.300 నుండి రూ.400 వరకు చేరుకున్నాయి. కొన్ని మల్టీప్లెక్స్‌లలో అయితే మొదటి వారం టికెట్ ధరలు రూ.500 వరకు కూడా పెంచుతున్నారు. ఈ ధరలు సామాన్య ప్రేక్షకుడికి చాలా భారంగా మారాయి. దీంతో కుటుంబంతో కలిసి సినిమా చూడాలంటే దాదాపు రూ.2 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది

# వరుస ఫ్లాప్స్‌తో కనిపించకుండాపోయిన హీరోయిన్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం ‘గిల్లి’తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది.

# అంచనాలు పెంచుతున్న మంచు మనోజ్ సినిమా టైటిల్

టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో



పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా “డేవిడ్ రెడ్డి” అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. “మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు. ఢిల్లీలో పెరిగాడు. ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే “డేవిడ్ రెడ్డి”లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు. సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోందని తెలుస్తోంది.టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. 21 టైటిల్ ‘డేవిడ్ రెడ్డి’. ఇది 1897..1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా” అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు “డేవిడ్ రెడ్డి” అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

# చిరంజీవి బర్త్‌డేకు 157 సినిమా ఫస్ట్ లుక్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే ‘సంక్రాంతికి వస్తున్నాం’తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది ఈ చిత్రం. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి తాజా అప్‌డేట్ ఒకటి బయటకి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్‌తో ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజ సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు సమాచారం. కాగా దీని అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సా గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమ నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజమైన పేరు శ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**